19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 19 జూన్ 2025 పేజీలు : 8


### వర్షాకాలంలో ప్రజలకు

## ఇబ్బందులు కలుగకుండా చూడాలి

**-కోరుట్ల ఎమ్మెల్యే**
**డా. కల్వకుంట్ల సంజయ్**



**చురకలు విలేకరి, కోరుట్ల/మెట్పల్లి, జూన్ 18 :** వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ అన్నారు. బుధవారం కోరుట్ల, మెట్పల్లి పట్టణాల్లోని మున్సిపల్ కార్యాలయాల్లో వర్షాకాలం ప్రారంభమైన దృష్ట్యా మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు 2లో




### - పోలీస్ గుప్పిట్లో కేంద్ర కమిటీ నేతల ఆనవాళ్లు
### - గురితప్పని పోలీస్ ఆపరేషన్
### - మైదానంలో సేఫ్ అరణ్యంలో అవుట్..

**అది చత్తీస్గడ్ కావచ్చు..అది ఒడిషా కావచ్చు ,అది ఆంధ్ర తెలంగాణ సరిహద్దుల ఉండొచ్చు..అడవులన్నీ అన్నల రక్తంతో తడిసి పోతున్నాయి.భుదవారం నాటి నెత్తురు మావో అగ్రనేతలు గాజర్ల రవిపగణేష్, మహిళా ముఖ్య నేత్రి అరుణ రక్తంతో అల్లూరి సీతారామరాజు తిరిగిన నేల తూటాల శబ్ధంథో తడిసి పోయింది.అసలు రెండేళ్ల కాలం నుండి కేంద్ర రాష్ట బలగలు జల్లెడ పట్టి అగ్రనేతలపై గురితప్పకుండా తూటా పేల్చుతున్నాయే.ఈ పరిణమాంలో మావోయిస్టుల ఉనికి ప్రమాదంలో పడిందని చెప్పొచ్చు.** -చురకలు ప్రతినిధి

మావో ముఖ్యనేత బల్మూరి నారాయణరావు అరెస్టు తర్వాత మావోలు గడ్డు స్థితిలోకి వెళ్లారు పార్టీ సెక్రటరీ నంబల్లాకేశవరావు,ముందుగా చలపతి మొన్న సుధాకర్ సహ భిహార్ మాంజా ఇప్పుడు గణేష్ వరుసబెట్టి పోలీసులు చంపుతున్నారు.ఈ వ్యవహారం విప్లవ అభిమానులను నిద్రలేకుండా చేస్తుంది. రేపు ఎవరు ఎక్కడ ఎన్కౌంటర్ అవుతారోనానే భయం వెంటాడుతుంది.తమ ఉనికిని కాపాడుకునేందుకు మావోయిస్టులు శక్తికి మించి పోరాడుతుంటే.. మరోవైపు వచ్చే ఏడాది నాటికి మావోయిస్టుల మాట వినబడకుండా వారిని సమూలంగా అంతమొందించాలనే లక్ష్యంతో భద్రతా బలగాలు 'ఆపరేషన్ కగార్' పేరుతో మెప్పేట దాడిని కొనసాగిస్తున్నాయి. మావోయిస్టు అగ్ర నేతలను టార్గెట్గా చేసుకుని సాయుధ బలగాలు గురి చూసి ఎటాక్ చేస్తున్నాయి. ఈ క్రమంలోనే వారు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లే ప్రయత్నం చేస్తున్న క్రమంలో బుల్లెట్ దెబ్బలకు విలవిలలాడుతూ ప్రాణాలు కోల్పోతున్నారు. 'ఆపరేషన్ కగార్' మొదలైన నాటి నుంచి ఇప్పటి వరకు జరిగిన ఎదురుకాల్పుల్లో సుమారు 200పైగా మావోయిస్టులు మరణించారు. ఇదే సమయంలో దండకారణ్యంలో భద్రతా బలగాల చేపడుతోన్న -2లో

### గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ను

## ప్రారంభించిన సీఎం, మంత్రి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (హైదరాబాద్) జూన్ 18 :** గూగుల్ దివ్యశ్రీ భవన్ లో ప్రముఖ ఐటీ దిగ్గజం గూగుల్ కంపెనీ ఏర్పాటు చేసిన గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు బుధవారం ప్రారంభించారు.గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ప్రారంభోత్సవంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ "భవిష్యత్తు కోసం ఎదురు చూడకూడదు. భావితరాల అవసరాలకు అనుగుణంగా భవిష్యత్తును నిర్మించాలి" అన్నదే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సంకల్పం. ఆ దిశగానే మా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తోంది.తెలంగాణ "ఎథికల్ ఇన్నోవేషన్" లో ఇతర రాష్ట్రాలకు టార్చ్ బేరర్ గా దిశా నిర్దేశం చేస్తుంది. "మాగ్నెట్ ఫర్ గ్లోబల్ కేపిటల్ గా" ఎదిగింది. "మోడల్ ఆఫ్ ఇన్క్లూసివ్ డిజిటల్ గవర్నెన్స్" గా మార్గదర్శకంగా నిలుస్తుంది అని పేర్కొన్నారు. హైదరాబాద్ అంటే ఒక నగరం కాదు. ఒక భవిష్యత్తు. 2024-25లో హైదరాబాద్ నుంచి రూ.2.68 లక్షల విలువైన ఐటీ/ఐటీఈఎస్ సేవలు ఎగుమతి అయ్యాయి. 40వేల మందికి కొత్తగా ఐటీ ఉద్యోగాలు లభించాయి అని పేర్కొన్నారు. అంతర్జాతీయ టాప్ 10 టెక్ దిగ్గజ కంపెనీల్లో 7 ఇక్కడ ఆపరేషన్స్ 2లో

### జర్నలిస్టుల సమస్యల

## పరిష్కారానికి కృషి చేస్తా




**-జగిత్యాల శాసనసభ్యులు**
**డా.సంజయ్ కుమార్.**
**-అట్టహాసంగా జగిత్యాల జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ మహాసభ**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 18 :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ విజ్ఞప్తి మేరకు జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానని జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. జర్నలిస్టులంతా ఐక్యంగా ఉండాలని, సమస్యల పరిష్కారానికి సమిష్టిగా ప్రయత్నం చేయాలన్నారు. బుధవారం జగిత్యాలలోని దేవిశ్రీ 2లో

## తాగునీటి సమస్యను పరిష్కారించాలని వినతి



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 18 :** జగిత్యాల పట్టణంలోని 8వ వార్డు గణేష్ నగర్ లో తాగునీటి పైపులైన్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ కాలనీవాసులు బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ వార్డులో తాగునీటి పైపులైన్ సమస్యతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని, సిసిరోడ్లు, డ్రైనేజి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్.రమేష్, సంతోష్ రావు, ఎల్లాల రాజేశ్వర్‌రెడ్డి, కమటాల రవీందర్, శేఖర్, సుభాష్, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 18 :** జగిత్యాల పట్టణంలోని ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ ఆధ్వర్యంలో సిబ్బంది బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూకపెల్లి అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్కు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ అధికారి రాజేశ్వర్ రెడ్డి, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ బిజెపి కార్యవర్గం ఏర్పాటు



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 18 :** జగిత్యాల పట్టణ బిజెపి నూతన కార్యవర్గాన్ని బుధవారం పట్టణ బిజెపి అధ్యక్షుడు కొక్కు గంగాధర్ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు ఆదేశాల మేరకు ప్రకటించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులుగా ముద్దం రాజు. ఠాకూర్ పవన్ సింగ్, గాదాసు రాజేందర్. ఇట్యాల రాము. ప్రధాన కార్యదర్శులుగా ఆముద రాజు, సిరికొండ రాజన్న, కార్యదర్శులుగా మేడిపెల్లి పుష్పారెడ్డి, నక్క జీవన్, గడ్డల లక్ష్మి, వోదాల మహేష్, కోశాధికారి మర్రిపెల్లి సాగర్, కార్యవర్గ సభ్యులుగా ఎనుగందుల గంగాధర్, తిరిపురం రాంచంద్రం, రాగిల్ల నారాయణ, ముద్దం గంగారెడ్డి, సోమ లక్ష్మి, కడార్ల లావణ్యలతో కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగాధర్ తెలిపారు. పట్టణంలో బిజెపిని మరింత బలోపేతం చేసేందుకు పట్టణ కార్యవర్గంతో పాటు, కార్యకర్తలందరు పని చేయాలని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించే దిశగా ముందుకు వెళ్తామని ఆయన తెలిపారు.

## సదాశివపల్లి శివాలయం వద్ద బోర్ వెల్ వేయించిన కేంద్రమంత్రి బండి సంజయ్

**చురకలు ప్రతినిధి కరీంనగర్,జూన్ 18 :** కరీంనగర్ నగరపాలక సంస్థ 7వ డివిజన్ పరిధిలో గల సదాశివపల్లిలోని శివాలయానికి కేంద్రమంత్రి బండి సంజయ్ బోర్ వెల్ వేయించారు. శివాలయం కు నీటి సమస్య ఉండడంతో స్థానిక ప్రజలు ఇటీవల ఏడవ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ , బీజేపీ నేత తోట సాగర్ దృష్టికి సమస్యను తీసుక వెళ్లారు. ఈ విషయాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లి శివాలయానికి బోర్ వెల్ వేయించడానికి తోట సాగర్ కృషి చేశారు. శివాలయానికి వచ్చే భక్తుల నీటి అవసరాల సౌకర్యార్థం అడిగిన వెంటనే బోరు వేయించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు ఏడవ డివిజన్ సదాశివ పల్లి ప్రజల పక్షాన తోట సాగర్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నేత తోట సాగర్ తోపాటు కోటి నర్సింహరెడ్డి, రాజశేఖర్, సంపత్, సంజీవ్, శ్రీనివాస్, సతీష్, సంతోష్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్‌ను ప్రారంభించిన సీఎం, మంత్రి

**మొదటి పేజీ తరవాయి....** నిర్వహిస్తున్నాయి అన్నారు.గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్(జీఎస్ఈసీ) హైదరాబాద్ ఐటీ రంగాన్ని మరింత ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని బలంగా విశ్వసిస్తున్నాను. విశ్వ యవనికపై హైదరాబాద్ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తం అయ్యేలా ఈ కేంద్రం దోహదపడుతుందని నమ్ముతున్నా అని స్పష్టం చేశారు.టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కే కొలదీ అనేక సవాళ్లు ఎదురవుతున్నాయి. ఇంటర్నెట్ వినియోగం సవాలుగా మారింది. క్షణం అప్రమత్తంగా లేకపోయినా సైబర్ మోసాల బారిన పడే అవకాశముంది. తప్పుడు సమాచారంతో ముప్పు వాటిల్లే ప్రమాదముంది. ఈ ఉపద్రవం మన వ్యక్తిగత జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తోంది అని పేర్కొన్నారు.ఈ ఏఐ యుగంలో సైబర్ సెక్యూరిటీ అనేది సవాలుగా మారింది. ఇలాంటి తరుణంలో భారత్ లో... అది కూడా హైదరాబాద్ లో ఆసియాలోనే మొదటి జీఎస్ఈసీని ఏర్పాటు చేసేందుకు గూగుల్ ముందుకు రావడం ఆహ్వానించదగ్గ పరిమాణం. ఇప్పుడున్న పరిస్థితుల్లో అవసరం అని స్పష్టం చేశారు."గ్లోబల్ సెక్యూరిటీ హబ్"గా ఈ కేంద్రం ఇంటర్నెట్ ను సురక్షితంగా వినియోగించేలా భారతీయుల్లో ముఖ్యంగా తెలంగాణ ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని ఆకాంక్షిస్తున్నాను. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నా. హైదరాబాద్ ను ఎంచుకున్నందుకు గూగుల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.మా ప్రభుత్వ లక్ష్యం డిజిటల్ తెలంగాణ 2.0 మాత్రమే కాదు. "సేఫ్ డిజిటల్ తెలంగాణ 2.0" మా లక్ష్యం. అందుకు అనుగుణంగానే పాఠశాల స్థాయి నుంచే సురక్షిత ఇంటర్నెట్ వినియోగం పై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటు న్నాం. గూగుల్ మాదిరిగానే మిగిలిన టెక్ దిగ్గజ సంస్థలు తెలంగాణ తో కలిసి రావాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.

# అల్లూరి జిల్లాలో మావో అగ్ర నేతల కాల్చివేత

**మొదటి పేజీ తరువాయి...** మారణహోమాన్ని వెంటనే నిలిపివేయాలని పలు ప్రజాసంఘాల నాయకులు, పార్టీల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

**నాడు కాల్పుల విరమణకు ఒప్పందం.....**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 2004లో ఎన్నికల ప్రచారంలో భాగంగా అప్పటి ప్రతిపక్ష నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి మావోయిస్టులతో శాంతి చర్చలు జరుపుతామని ప్రకటించారు. ఆ ఎలక్షన్లో కాంగ్రెస్ అఖండ విజయం సాధించింది. మే నెలలో సీఎంగా వైఎస్ ముఖ్యమంత్రి బాధ్యతలు చెపట్టిన తర్వాత మూడు నెలలకే మావోయిస్టులతో కాల్పుల విరమణకు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇక 1992లో మావోయిస్టులపై విధించిన బ్యాన్ను సైతం ఎత్తవేసింది. ఆ వరుస పరిణామాలతో ప్రభుత్వంతో శాంతి చర్చలకు సహృద్భావ వాతావరణం ఏర్పడింది.

**శాంతి చర్చలు హాజరైన మావోయిస్టు అగ్రనేతలు....**

ఎట్టకేలకు ప్రభుత్వంతో మావోయిస్టుల శాంతి చర్చలకు సమయం ఎట్టకేలకు రానే వచ్చింది. 2004, అక్టోబర్ 15 నుంచి 18 వరకు నాటి హోంమంత్రి జానారెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ కార్యాలయంలో చర్చలు జరిగాయి. ఈ భేటీకి సీపీఐ (మావోయిస్ట్) నాయకులైన అక్కిరాజు హరగోపాల్ రామకృష్ణ (ఆర్కే), చలం అలియాస్ సుధాకర్, గాజర్ల రవి అలియాస్ గణేశ్, జనశక్తి నేత రియాజ్, కూర దేవేందర్ అలియాస్ అమర్ లు హాజరయ్యారు. వారితో హోంమంత్రి ఆధ్వర్యంలోని నలుగురు సభ్యులతో కూడిన కేబినెట్ సబ్ కమిటీ భేటీ అయింది. సమావేశంలో భాగంగా గిరిజన భూముల రక్షణ, భూ సంస్కరణలు, గిరిజన హక్కులు ప్రాథమిక హక్కులు, ప్రజాస్వామ్య హక్కుల పునరుద్ధరణ, దళితులకు సామాజిక న్యాయం. అన్ని రంగాల్లో మహిళలకు సమాన హక్కులు, మైనారిటీల రక్షణే ప్రధానాంశాలుగా చర్చలు జరిగాయి.

**చర్చలు విఫలం.. మావోయిస్టులపై ప్రత్యక్ష యుద్ధం...**

ప్రభుత్వంతో మావోయిస్టుల శాంతి చర్చలు విఫలమయ్యాయి. ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలోకి రావాలని కోరడంతో అందుకు వారు అంగీకరించ లేదు. శాంతి చర్చలు ముగిసిన మరుసటి రోజు నుంచే అప్పటి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సర్కార్ మావోయిస్టులపై ప్రత్యక్ష యుద్ధాన్ని ప్రకటించింది. డీజీపీ స్వరణ్ జీత్ సేన్ ఆదేశాల మేరకు పోలీసులు, గ్రేహౌండ్స్ సిబ్బంది వరుస కూంబింగ్ ఆపరేషన్లు చేపడుతూ రాష్ట్రాన్ని ఎన్కౌంటర్లతో అట్టుడికించారు. ఈ పరిణామాలతో మావోయిస్టులకు ప్రభుత్వంపై విశ్వాసం దెబ్బతిన్నది. వరవర రావు, గద్దర్ వంటి ప్రముఖులు శాంతి చర్చలను కొలిక్కి తీసుకొద్దామని ప్రయత్నించినా విఫలయత్నమే అయింది.

**ఒక్కొక్కరుగా నలుగురు మృతి....**

2004 శాంతి చర్చల్లో పాల్గొన్న మావోయిస్టు అగ్రనేతలు ఒక్కొక్కరుగా వరుస ఎన్ కౌంటర్లలో ప్రాణాలు విడిచారు. 2005లోనే జనశక్తి కీలక నేత రియాజ్ ఎన్కౌంటర్లో మరణించారు. అనంతరం మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు అక్కిరాజు హరగోపాల్ అలియాస్ రామకృష్ణ (ఆర్కే) 2021లో అనారోగ్యంతో మృతి చెందారు. కాగా ఈ నెల 5న ఛత్తీస్ గఢ్ లోని బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు చలం అలియాస్ సుధాకర్ అలియాస్ గౌతమ్ మరణించారు. ఇవాళ మారేడుమిల్లి-రంపచోడవరం మండలాల సరిహద్దులో జరిగిన ఎన్కౌంటర్లో మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు, ఏవోబీ స్పెషల్ జోన్ కమిటీ కార్యదర్శి గాజర్ల రవి అలియాస్ గణేశ్ అలియాస్ ఉదయ్ మృతి చెందారు. అయితే, 2004 శాంతి చర్చల్లో పాల్గొన్న ఐదుగురిలో ఒకే ఒక్కరు ప్రాణాలతో ఉన్నారు. అతడే.. జనశక్తి నేత కూర దేవేందర్ అలియాస్ అమర్. ఆయన స్వయానా భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్-లెనినిస్ట్) జనశక్తి నేత కూర రాజన్న తమ్ముడు, అరుణోదయ విమలక్కకు సహచరుడు.

## వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు..

**మొదటి పేజీ తరువాయి....** కలగకుండా మురికి కాలువలను శుభ్రం చేయాలని, ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని, సీజనల్ వ్యాధుల పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వేంపేట బ్రిడ్జి వద్ద వర్షపు నీరు ఆగడంతో రాకపోకలు తీవ్ర ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని, బ్రిడ్జి వద్ద నీరు ఆగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో కోరుట్ల మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ టి.మోహన్. డిఈ నాగేశ్వర్రావు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**మొదటి పేజీ తరువాయి....** గార్డెన్ లో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జగిత్యాల జిల్లా తృతీయ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న మాట వాస్తవమేనని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. జర్నలిస్టులలో ఐక్యత లోపం ఉందని, ఐఎంఏ లాగా జర్నలిస్టుల అసోసియేషన్ ఏర్పడాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. జగిత్యాలలో జర్నలిస్టులకు తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని, సమస్యలను పరిష్కరిస్తానని ఆయన అన్నారు. జడ్పీ మాజీ ఛైర్మన్ దావా వసంత సురేష్, మున్సిపల్ తాజా మాజీ ఛైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు అండగా ఉండాలన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.అంతకు ముందు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రారంభోపన్యాసం చేస్తూ రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి ఏ మాత్రం బాగా లేదని, ఇటు యాజమాన్యాలు, అటు ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జర్నలిస్టుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని, గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అయినా జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోవడం లేదని, తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాలని మామిడి సోమయ్య కోరారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు నల్లాల జైపాల్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మహేష్, అనురాధ, సింగిల్ విండో ఛైర్మన్ పీ. మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాసం

**చురకలు,విలేఖరి, వెల్గటూర్, జూన్ 18 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పాశిగామ,ప్రాథమిక కిషన్ రావు పేట ప్రాథమికోన్న త పాఠశాలల్లో బుధవారం విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ బద్ధంగా పూజాది కార్యక్రమాలతో చిన్నారి విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. పిల్లలకు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాధికారి బోనగిరి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన



విద్య లభిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పీఎం పోషణ కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్న భోజనంలో వారానికి మూడు రోజులు కోడిగుడ్లు, మూడు రోజులు రాగి జావ అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చిప్ప నందయ్య, ప్రధానోపాధ్యాయు లు నీలం సంపత్ కుమార్ నర్మల గంగన్న, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సత్యవతి, ఆలయ కమిటీ చైర్మన్ బరుపటి జనార్ధన్, అర్చకులు గంట్యాల విద్యాసాగర్, తిరునహరి సాయికృష్ణ, ఉపాధ్యాయులు మహేష్, భవాని, మునీంద్ర, వనిత, శిరీష, సీఆర్పీ వైద్య వెంకటేష్, ఉపాధ్యాయుల తల్లిదండ్రులు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధుల విడుదల



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూన్ (18) :** ప్రస్తుత వానకాలం 2025-26 గాను రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం ద్వారా పెట్టుబడి సహాయం కింద ఎకరానికి 6వేల రూపాయలు చొప్పున ప్రతి రైతుకు అందించడం జరుగుతుంది. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం నిధుల విడుదల చేయగా బుధవారం వరకు ఇబ్రహీంపట్నం మండలంలో 11090 మంది రైతులకు గాను 8392 మంది రైతులకి 6.15 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగింది. మండలలో నాలుగు క్లస్టర్ లలో రైతు భరోసా అందిన రైతుల సంఖ్య మరియు డబ్బుల వివరాలు గోధుర్ క్లస్టర్ పరిధి లో 2053 మంది రైతులకి 1.55 కోట్ల రూపాయలు,ఇబ్రహీంపట్నం క్లస్టర్ పరిధి లో 2069 మంది రైతులకి 1.49 కోట్ల రూపాయలు,వర్షకొండ కస్టర్ పరిధి లో 2231 మంది రైతులకి 1.63 కోట్ల రూపాయలు,వేములకుర్తి క్లస్టర్ పరిధి లో 2039 మంది రైతులకి 1.46 కోట్ల రూపాయలు జమ అయిన్నట్లు ఇబ్రహింపట్నం మండల వ్యవసాయ అధికారి అకు రాజ్ కుమార్ పెర్కోన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన జువ్వాడి

**-నేరవేరుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కళ**

**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి ,జూన్ 18 :** మల్లాపూర్ మండలం కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ఇటీవల ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి ప్రోసిడింగ్ పత్రాలను అందజే యడం జరిగింది అందుకు సంబం ధించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేపట్టారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి టెంకాయ కొట్టి ఇందిరమ్మ ఇండ్ల పనులను ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం ఆనందం ఉందని ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందుకున్న



లబ్ధిదారులు ఎన్ని ఏండ్లుగా ఎదిరి చూస్తున్న వారి కళ నెరవేరుతుండంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్ధి దారులందరికీ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీ డింగ్ పత్రాలను ఇటీవల అందజేయడం జరిగిందని ఇందులో భాగంగా బుధ వారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టగా ఇట్టి కార్యక్రమం లో పాల్గొని టెంకాయ కొట్టి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అన్నింటినీ తప్పకుండా నెరవేరుతుందన్నారు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వర గా చేపట్టాలని కోరారు ఇంటి నిర్మాణం ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని బ్యాంకు ఖాతాలో డబ్బులు జమవుతాయన్నారు కావున అర్హులైన ప్రతి ఒక్కరు త్వరగా ఇందిర మ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని కోరా రు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం పాటు పడే ప్రభుత్వం అన్నారు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్ధిదారులకు ఇంది రమ్మ ఇండ్ల ప్రోసీడింగ్ పత్రాలు అంద జేయడమే కాకుండా అర్హులైన లబ్ధి దారులు అందరికీ కూడా రేషన్ కార్డు లు మంజూరు చేస్తూ రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులందరికీ సన్న బియ్యాన్ని పంపిణీ చేపట్టిందన్నారు కావున అర్హులై న ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి కోరారు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయ కులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇజ్రాయిల్‌లో జగిత్యాల వాసి మృతి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 18 :** ఇజ్రాయిల్-ఇరాన్ దేశాల మధ్య భీకర యుద్ధం జరుగుతున్న ప్రదేశంలో జగిత్యాల పట్టణానికి చెందిన రేవెల్ల రవీందర్ మృతి చెందినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. బతుకుదెరువు కోసం ఇజ్రాయిల్ వెళ్లిన రవీందర్ బాంబుల చప్పుడుతో గుండెపోటుతో మృతి చెందాడు. మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందటంతో ఇంటి వద్ద కన్నీరు మున్నీరు అవుతున్నారు. ఇప్పటికే ఇజ్రాయిల్-ఇరాన్ దేశాల మధ్య భీకర యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో విమాన రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. దీంతో రవీందర్ కుటుంబ సభ్యులు ఆయన మృతదేహం కోసం ఆందోళన చెందుతున్నారు. పేదరిక కుటుంబం కాగా బతుకు దెరువు కోసం ఇజ్రాయిల్ వెళ్లాడు.. అక్కడ మృతి చెందటంతో అతని చివరి చూపు చూసుకునేందుకు కుటుంబ సభ్యులు ఎదిరి చూస్తున్నారు. ప్రభుత్వం మృత దేహాన్ని తెప్పించాలని



వేడుకుంటున్నారు.

# కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, జూన్ 18 :** మెట్టుపల్లి పట్టణంలో టిపిసిసి డెలిగేట్ సుజిత్ రావు ఆదేశాల మేరకు కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ అమ్ముల పవన్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,మెట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి షాకిర్,రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి,మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,కల్లెడ గంగాధర్, మామిడి రాజశేఖర్ రెడ్డి,సల్ల సునీల్,ఎట్టేం మల్లేష్,కోరే రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , జూన్ 18 :** మెట్ పల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇబ్రహీంపట్నం & మల్లాపూర్ మండలానికి చెందిన 41 మంది లబ్ధిదారులకు 1,005,000/- పది లక్షల ఐదు వేళ రూపాయల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.

# చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం



**చురకలు విలేకరి, వెల్గటూర్, జూన్ 18 :** వెల్గటూర్ మండలంలోని పాశిగామ ప్రాథమిక పాఠశాల, కిషన్ రావు పేట లోని ప్రాథమికోన్నత పాఠశాలల్లో బుధవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చిన్నారులకు సంప్రదాయ బద్ధంగా పూజాది కార్యక్రమాల మధ్య చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం పిల్లలకు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి బోనగిరి ప్రభాకర్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పీఎం పోషణ కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్న భోజనంలో వారానికి మూడు రోజులు కోడిగుడ్లు, మూడు రోజులు రాగి జావ అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చిప్ప నందయ్య, ప్రధానోపాధ్యాయులు నీలం సంపత్, నర్మల గంగన్న, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సత్యవతి, ఆలయ కమిటీ చైర్మన్ బరుపటి జనార్ధన్, ఉపాధ్యాయులు మహేష్, భవాని, మునీంద్ర, వనిత, శిరీష, సీఆర్పీ వైద్య వెంకటేష్, ఉపాధ్యాయుల తల్లిదండ్రులు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులుగా ద్యావర సంజీవ రాజు

## -రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నం కిషన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 18 :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూ జే ఎఫ్) జిల్లా నూతన కార్యవర్గన్ని బుధవారం నిర్వహించిన మూడవ జిల్లా మహాసభ ల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా ద్యావర సంజీవ రాజు,జిల్లా కార్యదర్శిగా మేన్నేని రవీందర్ రావు,జిల్లా కోశాధికారిగా మేన్నేని శ్రీనివాస్ రావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ గా ఆముద లింగారెడ్డి లతోపాటు మరో ముగ్గురు ఉపాధ్యక్షులు రాగం రమేష్,పిప్పరి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులు గా దూడ జీవన్,అన్వేష్,రేణికుంట శ్రీనివాస్,ఆనంతుల కాంతరావు,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా సిరిపురం శ్రీనివాస్, గోపాడి నరేందర్ రావు, చింత రోజా, బోరగల్ల లావణ్య, మాకు రాజలింగం, వేముల కృష్ణ, జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎన్. జైపాల్, రాష్ట్ర కౌన్సిల్సభ్యులుగా ఎన్నం కిషన్ రెడ్డి, బలిజ రాజిరెడ్డి లు ఎన్నికయ్యారు. ముఖ్య అతిథులుగా జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్. సంజయ్ కుమార్, మాజీ జెడ్పి ఛైర్పర్సన్ దావ వసంత సురేష్,మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ఆడువా జ్యోతి లక్ష్మణ్, మాజీ జెడ్పీటీసి మహేష్, సింగిల్ విండో చైర్మన్ మహిపాల్ రెడ్డి,అనురాధ,ఐఎఫ్ డబ్ల్యూ జే జాతీయ కార్యదర్శి,ఫెడరేషన్ జాతీయ నాయకులు పులిపలుపుల ఆనందం, రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్,వళ్ళాల జగన్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా ఫెడరేషన్ కార్యదర్శి కుడితాడి బాబురావు,టీవీ సూర్యంలు పాల్గొన్నారు.

# పరిశుభ్రత ....పచ్చదనం...



**చురకలు విలేకరి, రాయికల్, జూన్ 18 :** గాంధీ విగ్రహం కాళ్ల వద్ద మీటర్ ఎత్తులో రాగి చెట్టు పెరగడంతో చెట్టు వేళ్ళ నుండి తొలగించి వేరే చోట మొక్క నాటి గాంధీ నేర్పిన మార్గం పరిసరాల పరిశుభ్రత.. పచ్చదనంను చాటిన రాయికల్ పట్టణానికి చెందిన జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షాకీర్. బుధవారం రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ లోని గాంధీ విగ్రహం వద్ద రాగి మొక్క,గడ్డి పెరగడంతో మహాత్ముని చుట్టూ అపరిశుభ్రంగా ఉండడంతో స్పందించిన యువజన నాయకులు మహమ్మద్ షాకీర్ తన మిత్ర బృదంతో కలసి గాంధీ విగ్రహం చుట్టూ పిచ్చి చెట్లు తొలగించి పరిశుభ్ర పరిచారు. అలాగే భవిష్యత్తులో పిచ్చి మొక్కలు పెరగకుండా సిమెంట్,ఇసుక,కంకర కలపి బెడ్డు వేశారు.అత్యంత ఔషధ గుణాలు కలిగిన రాగి మొక్కను భాద్యతతో మాదిగ కుంట పరిసరలలో మొక్కలను నాటారు. ఇట్టి ఫోటో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పట్టణ మండల ప్రజలు షాకీర్ ను మిత్ర బృందాన్ని అభినందిస్తూ ప్రశంసించారు. ఈ కార్యక్రమమంలో హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాకేష్ నాయక్,కోల అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 18 :** తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో ధర్మపురి పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా నూతన విద్యుత్ స్తంభాల కొరకు 26 లక్షల రూపాయలు మంజూరు కాగా బుధవారం 3వ వార్డులో నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ధర్మపురి పట్టణంలోని 15 వార్డుల్లో ఎక్కడైతే విద్యుత్ స్తంభాల సమస్య ఉందో గుర్తించామని, వాటి సమస్య పరిష్కార కార్యక్రమం ప్రారంభం అయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిల్ముల లావణ్య లక్ష్మణ్, ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, విద్యుత్ శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్ కల్లెడ రాజశేఖర్, మున్సిపల్ సిబ్బంది, మాజీ కౌన్సిలర్లు వేముల నాగలక్ష్మి, సంగనబట్ల సంతోషి, జక్కు పద్మ నాయకులు వేముల రాజేష్,చీపిరిశెట్టి రాజేష్, వొజ్జల నరేందర్, చిట్టనోజు రమేశ్, గరిగె రమేష్,ప్రశాంత్,నరేష్, బొల్లారపు పోశన్న పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక





**చురకలు విలేకరి, రాయికల్, జూన్ 18 :** రాయికల్ లయన్స్ క్లబ్ 2025-26 సంవత్సరం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షులుగా న్యాయవాది కొత్తపెల్లి రంజిత్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా బొడగం అంజిరెడ్డి, కోశాధికారిగా బెక్కం తిరుపతి లు ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకులు బత్తిని భూమయ్య ,మ్యాకల రమేష్ లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్,కోశాధికారి కట్ల నర్సయ్య,క్లబ్ సభ్యులు కాటిపెల్లి రాంరెడ్డి,గంప ఆనందం,దాసరి గంగాధర్,ఎద్దండి దివాకర్, కొమ్ముల ఆది రెడ్డి,కొయ్యేడి మహిపాల్ రెడ్డి,వాసం ప్రసాద్, రాంప్రసాద్,వెంకట్ రెడ్డి,నవీన్,శ్రీనివాస్, శివప్రసాద్, సుదవేణి మురళి,గంట్యాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులపై సమీక్ష



**చురకలు విలేకరి, కోరుట్ల రూరల్, జూన్ 18 :** కోరుట్ల పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉపాధి హామీ పనులు పారిశుధ్య పనులపై జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి మదన్ మోహన్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను క్వాలిటీగా నిర్వహిస్తూ, కూలీలకు గరిష్ట వేతనం పొందేలా పని కల్పించాలని, కార్యదర్శులు గ్రామాలలో పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు సమయస్ఫూర్తితో నిర్వహిస్తూ, ప్రజల నుండి వచ్చే ప్రతి దరఖాస్తును పరిశీలించి ప్రజలకు జవాబుదారిగా ఉండాలని ఆదేశించారు. ఎంపిడిఓ వోదెల రామకృష్ణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు సంబందించిన పనులను ఎప్పటికప్పుడూ సమీక్షిస్తూ లబ్దిదారుల సమన్వయంతో ఇండ్లు త్వరగా చేపట్టి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఎంపిఓ కృపాకర్, ఎపిఓ మమత, లక్ష్మణ్ ఈ సి మాస్టర్ ట్రైనర్, ఎస్ బి ఎం చిరంజీవి, గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, టిఏలు, ఫీల్డు అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# స్వర్ణకార సంఘం అధ్యక్షుడిగా మహేష్



**చురకలు ప్రతినిధి, మెటుపల్లి , జూన్ 18 :** పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడిగా వంగల మహేష్ ఎన్నికయ్యారు.పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్ష, కార్యవర్గం రెండు సంవత్సరాల కాలపరిమితికి పట్టణంలోని వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఎన్నికలు నిర్వహించి,కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.అధ్యక్షుడు వంగల మహేష్ తో పాటు ఉపాధ్యక్షుడిగా శ్రీపాద సతీష్,ప్రధాన కార్యదర్శి తోగిటి విద్యాసాగర్,సహాయ కార్యదర్శి కలికోట లక్ష్మణ్ లు ఎన్నికైనట్లు,కోశాధికారిగా మాల్యాల శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా నూతన స్వర్ణకార సంఘం అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ..స్వర్ణకార సంఘం అభివృద్ధికి అందరి సహకారంతో ముందు కెళ్తానని,తన ఎన్నికకు సహకరించిన స్వర్ణకార సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసారు శుక్రవారం రోజున ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని దీనికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ముఖ్య నియోజకవర్గ నాయకులు పాల్గొంటారని అన్నారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సంఘ కుల బంధువులు అభినందించారు.

# మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , జూన్ 18 :** మెట్పల్లి మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.వర్షాకాలం ప్రారంభమవుతున్న దృష్ట్యా పలు సమస్యలను ఎమ్మెల్యే మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది వాటిని వెంటనే పూర్తి చేయాలని అధికారులను కోరారు.వెంపేట రోడ్ బ్రీడ్జి కింద వర్షం కురిస్తే నీళ్లు ఆగడం వలన రాకపోకలకు తీవ్రఇబ్బది అవుతుందని దానికి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.కొన్ని వార్డులలో డ్రైనేజీ సమస్యలు ఉండటం వలన నీరు నిలువగా ఉంటుందని వెంటనే వాటిని తియించాలని తెలిపారు.మున్సిపల్ కమిషనర్ మోహన్,డి,ఈ నాగేశ్వరరావురావు మున్సిపల్సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**చురకలు విలేకరి,మెట్పల్లి, జూన్ 18 :** మెట్ పల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాలకు చెందిన 41 మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు రూ. 1,005,000 విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు.ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా డబ్బులు జమ

**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జూన్ 18 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వానకాలం 2025-26 కు గాను రైతుల ఖాతాలో బుధవారం రైతు భరోసా డబ్బులు జమ చేసినట్లు మండల వ్యవసాయధికారి దీపిక పేర్కొన్నారు. రైతు ఖాతాలో ఎకరానికి రూ.6000 చొప్పున మండలానికి సంబంధించి ఇప్పటి వరకు బండలింగాపూర్ క్లస్టర్పరిధిలో 2537మంది రైతులకు రూ1,63,17329 , జగ్గసాగర్ క్లస్టర్ 2128 రైతులకు రూ1,56,97558, మెట్లచిట్టాపూర్ క్లస్టర్ 1716 రైతులకు రూ1,29,27396 మరియు వెల్లుల పరిధిలో 2865 రైతులకు రూ1,89,84522 రైతులఖాతాలో జమ చేయడం జరిగిందని,మండలం మొత్తానికి 12336 రైతులకు రూ8,16,91852 రైతు భరోసా కింద ప్రభుత్వం డబ్బులు విడుదల చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేసినట్లు వ్యవసాయాధికారి దీపిక తెలిపారు.

# రేకుర్తిలో భూకబ్జాలకు ఎమ్మెల్యే గంగుల నైతిక బాధ్యత వహించాలి

**-ఎమ్మెల్యే గంగుల అనుచరుడు నందేల్లి మహిపాల్, అతడి గ్యాంగ్ పై షీట్లు తెరవాలి**
**-రేకుర్తి రెవెన్యూలో మొత్తం సర్వే నెంబర్లు 230ఉండగా.. 231, 232,233 దొంగ సర్వే నంబర్లను సృష్టించిన భూమాఫియా**
**-సీపీకి..తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అఖిల్ పాషా విజ్ఞప్తి**



**చురకలు విలేకరి,కరీంనగర్, జూన్ 18 :** గత పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో కరీంనగర్ పట్టణంలో,శివారు ప్రాంతమైన సీతారాంపూర్,రేకుర్తిలో జరిగిన భూ కబ్జాలకు అప్పుడు మంత్రిగా ఉన్న ప్రస్తుత కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని తీన్మార్ మల్లన్న టీం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అఖిల్ పాషా డిమాండ్ చేశారు. బుధవారం కరీంనగర్ శివారు 18వ డివిజన్ రేకుర్తి కాళోజీ నగర్ ప్రాంతంలో కబ్జాకు గురైన సర్వేనెంబర్ 227లోని భూమిని,తన టీం,స్థానికులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా అఖిల్ పాషా మీడియాతో మాట్లాడారు గంగుల కమలాకర్ మంత్రిగా ఉన్న హయాంలో శివారు ప్రాంతమైన రేకుర్తి అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా ఇక్కడి భూములకు విలువ పెరిగిపోవడంతో ఈ భూములపై కన్నేసిన మంత్రి ప్రధాన అనుచరుడు నందేల్లి మహిపాల్ తో పాటు అతడి గ్యాంగ్ కలిసి ఏకంగా రేకుర్తి రెవెన్యూ పరిధిలో 1955 ఖస్రా పహాని నుండి నేటి వరకు కూడా మొత్తం 230 సర్వే నెంబర్లు మాత్రమే ఉండగా ఈ భూకబ్జాకోర్లు అప్పటి మంత్రి అండదండలతో రెచ్చిపోయి ఏకంగా రెవెన్యూ శాఖ తప్పుడు తోవ పట్టిస్తు 231, 232, 233 సర్వే నెంబర్లను సృష్టించి అందులో దొంగ దస్తావేజులు తయారు చేయించి, 227వ సర్వే నెంబర్ లో షేఖాన్ కుటుంబ సభ్యులకు చెందిన విలువైన భూములను అడ్డదారిలో కబ్జా చేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు.ఈ అంశంపై భూమి యజమాని షేక్ అబూబకర్ ఖాలీద్ రెవెన్యూ అధికారులను సంప్రదించి, సదరు బిఆర్ఎస్ పార్టీ నాయకుడు నందేలి మహిపాల్ దస్తావేజు నకిలీదని గుర్తించి కొత్తపల్లి పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయగా దస్తావేజులను పరిశీలించి నందేల్లి మహిపాల్ బండి పల్లి సురేందర్, బండారి మారుతితో పాటు మరో ముగ్గురిపై 269/2025 ద్వారా కేసు నమోదు చేశారని చెప్పారు. టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలు,భూ కబ్జాలు ఒక్కొక్కటిగా బయటికి వచ్చి నందలి మహిపాల్ పై ఎన్నో కబ్జాల కేసులు ఇప్పటికే నమోదయ్యాయని,కబ్జాలు చేస్తే ప్రభుత్వం వీరిపై షీట్లు ఎందుకు తెరవడం లేదని ప్రశ్నించారు.భూ కబ్జాలకు పాల్పడిన వీరందరిపై తక్షణమే పీడియాక్ట్ నమోదు చేయాలని జిల్లా పోలీసు కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు.మహిపాల్‌పై ఎన్నో కేసులు నమోదై సిపి అభిషేక్ మహంతి ఉన్నప్పుడు జైలుకు కూడా వెళ్లి రావడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో నుంచి పోయినప్పటికీ ఇంకా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ కార్పొరేటర్లు,కిందిస్థాయి నాయకులు మాత్రం ఇంకా తామే అధికారంలో ఉన్నట్లు భ్రమలో ఉంటూ,భూకబ్జాలకు పాల్పడుతుండటం వారిపై నేటికి ఇంకా కేసులు నమోదవు తున్నా,వారి జీవన విధానంలో మార్పు రాకపోవడం సిగ్గుచేట అన్నారు. భూ కబ్జాలకు పాల్పడుతున్న ఎంతటి వ్యక్తులైన వదలకుండా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్న పోలీసుల పాత్ర అభినందనీ యమన్నారు. బిఆర్ఎస్ పార్టీ హయాంలో పోలీసులను సైతం మజ్జిగ చేసుకుని అధికార దర్పాన్ని ప్రదర్శిస్తూ భూకబ్జాలకు యథేచ్ఛగా పాల్పడిన బిఆర్ఎస్ పార్టీ నాయకులకు అడ్డు అదుపు లేకుండా పోయిందని విమర్శించారు.ఎండాకాలం పోయాక వానాకాలం వస్తుందని బిఆర్ఎస్ పార్టీ నాయకులకు తెలియదేమోనని ఎద్దేవా చేశారు. పేదలపై జలుం చేసే వారిపై, భూకబ్జాలకు పాల్పడే బీఆర్ఎస్ పార్టీ నాయకులపై ప్రజలు తిరగబడి జవాబు చెప్పాలని పిలుపునిచ్చారు.

# జీవిత బీమా ప్రతి వ్యక్తికి అవసరం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 18 :** నేడు ఈ కాలంలో ప్రతి ఒక్కరికి జీవిత బీమా అవసరం అని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నిజాంబాద్ జిల్లా ఏటీఎం సురేష్ అన్నారు. నిజామాబాద్ జోన్లో డీజీఎం సురేష్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి చెక్కు బుధవారం అందజేశారు. వివరాల్లోకి వెళ్తే సోన్ మండల కేంద్రం న్యూ బొప్పారం గ్రామానికి చెందిన రాజుల రాజేశ్వర్ గారు మన శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో 21,803 రూపాయల పాలసీ తీసుకొని మూడు నెలల్లో గుండె పోటు తో మరణించడం జరిగింది. ఇందుకు గాను నామినీ ఐన గాజుల లక్ష్మి కి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా వచ్చిన డబ్బులు 3,30,603 రూపాయలను ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో మన కంపెనీ ఏజీఎం సురేష్ డి ఎం రవి సార్, బ్రాంచ్ మేనేజర్ వినోద్ కుమార్ మాజీ ఎంపీపీ సరికెలా గంగన్న వైస్ఎంపీపీ అంకుల నాగయ్య, మాజీ సర్పంచ్లు శ్రీనివాస్ రెడ్డి ,రామ్ రెడ్డి, శ్రీనివాస్ ,మౌలానా ముఖ్య గా అతిథులు హాజరు కావడం జరిగింది, ఎంప్లాయిస్ ప్రమోద్ కుమార్, డీఈవోమిత్రులు బంటి పులి రాము సార్, అంకం శ్రీనివాస్ ఏజెంట్ మిత్రులు,గ్రామ ప్రజలు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

## వన్ ఇయర్ సక్సెస్ఫుల్
# కలెక్టర్‌కు అంభినందనల వెల్లువ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 18 :** రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్గా బాధ్యతలు చేపట్టి నేటికీ సంవత్సరకాలం సక్సెస్ గా పూర్తి కావడంతో బుధవారం కలెక్టర్ కార్యాలయంలో సందీప్ కుమార్ ఝా కు ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఏఎంసీ చైర్మన్ షేక్ ససాబేర బేగం గౌస్, మండల అధ్యక్షులు సద్ది లక్ష్మా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు దొమ్మటి నర్సయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి షకీల్, డైరెక్టర్ మేండే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు ఆహ్వానం



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 18 :** జగిత్యాల పట్టణంలో నేడు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జరిగే పెద్దమ్మతల్లి బోనాల జాతరలో పాల్గొనాలని కోరుతూ బుధవారం ముదిరాజ్ యువజన సంఘ నాయకులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కు ఆహ్వాన పత్రికను అందించారు.ఈ కార్యక్ర మంలో మాజీ కౌన్సిలర్ పంబాల రాము, అధ్యక్షుడు నీలం పెద్దులు, కంకువాల గంగరాజం, నాయకులు జగదీష్. భీమయ్య, గంగాధర్, లింగం, భీమయ్య,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలనలో యువత పాత్ర కీలకం



**చురకలు విలేకరి,కరీంనగర్, జూన్ 18 :** కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ సూచనల మేరకు ఎల్.యం.డి ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ తిమ్మాపూర్ మండలంలో ని రామకృష్ణా కాలనీ లో గల జ్యోతి బాపులే బి.సి వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో విద్యార్థులకు గంజాయి నిర్మూలన గురించి అవగాహన కల్పించడం జరిగింది. చాలామంది యువత గంజాయి మత్తులో పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఎవరైనా గంజాయి అమ్మినట్లయితే పోలీస్ వారికి సమాచారం అందించవలసిందిగా చెప్పడం జరిగింది. అలాగే ప్రేమ గంజాయి ని సేవించడం లేదా అమ్మినట్లయితే చట్టరీత్య చర్య తీసుకోపడుతుందని హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటరమణ గారు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## యోగాతో ఆరోగ్యం..

**-30 నిమిషాల పాటు ప్రతిరోజు యోగా చేయాలి**
**-పర్యావరణ ప్రేమికుడు దుంపెన రమేష్**



**చురకలు విలేకరి, ఎల్లారెడ్డిపేట, జూన్ 18 :** నిరంతరం క్రమం తప్పకుండా 30 నిమిషాల పాటు యోగ చేస్తే ఆరోగ్యం బాగుంటుందని పర్యావరణ ప్రేమికుడు దుంపెన రమేష్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపురం గ్రామానికి చెందిన రమేష్ ఎల్లారెడ్డిపేటలో స్థిరపడ్డాడు. గత కొన్ని సంవత్సరాలుగా మొక్కలను పెంచుతూ, పంచుతూ పర్యావరణాన్ని కాపాడుతున్నాడు. బుధవారం ఆయన మాట్లాడుతూ యోగా ప్రతి ఒక్కరూ చేస్తే ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా మందులు వాడకుండా దీర్ఘకాలికంగా బ్రతకొచ్చని స్పష్టం చేశారు. అదేవిధంగా ప్లాస్టిక్ను నియంత్రించాలని దానిద్వారా క్యాన్సర్ లాంటి వ్యాధులు సంక్రమిస్తున్నాయని పేర్కొన్నారు.

## లంచం అడుగుతున్నారా.. ఫోన్ చేయండి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 18 :** ప్రజా సమస్యలను పరిష్కరిం చడంలో అధికారులు నగదు ఆశిస్తే 1064 టోల్ ఫ్రీ, 9440446106 నంబర్ను సంప్రదించాలని ఏ సి బి డి ఎస్ పి విజయ్ కుమార్ సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, లంచాల కోసం ఎవరైనా వేధిస్తే ఏసిబి అధికారులను సంప్రదించాలని అన్నారు. ఇటీవల కరీంనగర్, ఎల్లారెడ్డిపేట, రాయికల్లో ప్రభుత్వ అధికారులు లంచం తీసుకుంటుండగా ఏ సి బి అధికారులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నాట్లు ఏసిబి డిఎస్పి తెలిపారు ,

## యువకుడి ఆత్మహత్య



**చురకలు విలేకరి, ఎండపల్లి, జూన్ 18 :** ఎండపల్లి మండలంలోని చర్లపల్లి గ్రామానికి చెందిన పత్తిపాక సుధాకర్(28) అనే యువకుడు బుధవారం ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సుధాకర్ కు ఇటీవలే వివాహం అయిందని, బుధవారం తెల్లవారు జామున ఇంట్లో ఫ్యాన్కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు.

# ఆర్‌జి త్రీ ఏరియాలో సమస్యలు పరిష్కరిస్తాం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 18.** ఆర్జీ 3 పరిధిలోని సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం అని జి ఎం కొలిపాక నాగేశ్వరావు అన్నారు. బుధవారం ఆర్ జి త్రీ సీఎం కార్యాలయంలో ప్రాతినిధ్య సంఘం ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో ప్రాతినిధ్య సంఘం అయినటువంటి సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ప్రతినిధులతో బుదవారం జి.యం.కార్యా లయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో భాగంగా ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావుతో ప్రాతినిధ్య సంఘం ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో జి.యం. కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ఉద్యోగుల కోసం విశ్రాంతి గది నిర్మించడం, రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని యోగా మందిరానికి ఓవర్ హెడ్ ట్యాంక్ ఏర్పాటుచేయడం,వ్యాయామశాలలో ఫ్యాన్లు ఏర్పాటు చేయడం, వ్యాయామ పరికరాలను మరమ్మతు చేయించడం, 2024-25 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాన్ని సాధించినందుకు గాను ఏరియా ఉద్యోగులకు మిఠాయి పొట్లాలు ఇవ్వ డం, గతంలో మాదిరిగానే ఉద్యోగులకు సి.యం.పి.ఎఫ్. చిట్టీలు అందించడం, అడ్రియాల లాంగ్ వాల్ గనిలో ఉన్న సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ ఉద్యోగులను ఆర్జీ - 3 ఏరియాకు పంపించడం, స్టోర్ కీపర్ టెక్నీషియన్, రికార్డు అసిస్టెంట్, ఆఫీస్ అటెండెంట్, ఫ్యాన్ పోస్టులను భర్తీ చేయడం, ఉపరితల గని క్వారీలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగుల కు మొబైల్ మరుగుదొడ్లను ఏర్పాటు చేయడం, మహిళా ఉద్యోగుల పిల్లల కోసం ఏర్పాటు చేసినటువంటి శిశు సంరక్షణా కేంద్రంలో పనిచేస్తున్న ఆయాకు పెండింగ్లో ఉన్న జీతం ఇవ్వడం, సెక్యూరిటీ కార్యాలయం, డిస్ట్రిబ్యూషన్ పాయిం ట్, చెక్ పోస్ట్ లలో కిటికీలు, కుర్చీలు, బెంచీలు ఏర్పాటు చేయడం, రాణి రుద్ర మదేవి క్రీడా ప్రాంగణంలో పడమర వైపు కాలువ నిర్మించడం, లాంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జి.యం. కొలిపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సం బంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పోరే ట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యల ను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు సాయికృష్ణ, శ్రీనివాస్ రావు, టి.మల్లిక, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖరబాబు, ఎస్వోటుజియం యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సి.హెచ్.వెంకటరమణ, జె.రాజశేఖర్, విభాగాధిపతులు కె.చంద్రశేఖర్, బి.సుదర్శనం, బి.రాజేంద్రకుమార్, కాశీవిశ్వేశ్వరరావు, అధికారులు చంద్ర శేఖర్, సునీల్ ప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



**చురకలు విలేకరి, కోరుట్ల, జూన్ 18 :** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. కోరుట్ల పట్టణ సినారే కళాభవన్ లో బుధవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ మండలాలు పట్టణాలను గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ వివిధ పదవుల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఓబిసి సెల్ కన్వీనర్ కత్తి వెంకటస్వామి, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి, జగిత్యాల జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ అంజన్ కుమార్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు లు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని, పదవులు ఆశించే ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని కోరారు. పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా పార్టీ కోసం కష్ట పడి పని చేసిన వారికి పార్టీలో తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ నాయకులు కొమిరెడ్డి కరంచంద్, కొమిరెడ్డి విజయ్ ఆజాద్, కాంగ్రెస్ పార్టీ గ్రామాల పట్టణాల మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరెల్లి మల్లేష్‌కు ఆత్మీయ సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 18 :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆర్ఆర్ గార్డెన్ లో జరిగిన టిడబ్ల్యూజే (ఐ జె యు)ఎన్నికల్లో ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సీనియర్ పాత్రికేయులు పెద్దపల్లి జిల్లా వార్త స్టాఫ్ రిపోర్టర్ ఆరెల్లి మల్లేష్ ను సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, ఎస్సీ,ఎస్టీ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్, బందెల రాజశేఖర్ , బందెల శ్రీనివాస్ లు బుధవారం రోజున జిల్లా కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మల్లేష్ ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఆ రెల్లి మల్లేష్ ఎవరికి ఏ ఆపద వచ్చినా అన్నా అంటే నేనున్నానంటూ సహాయం చేసే మంచి మనసున్న వ్యక్తిని అన్నారు. ఇలాంటి వ్యక్తికి జిల్లా ఉపాధ్యక్షులుగా పదవి రావడం ఆనందంగా ఉందని తెలిపారు. మల్లేష్ ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, భార్యా పిల్లలతో ,సుఖసంతోషాలతో పదికాలాలపాటు చల్లగా వర్ధిల్లుతూ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి ఎల్లప్పుడూ ప్రజా సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 18 :** కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలో ముదిరాజుల ఆరాధ్య దైవమైన శ్రీ పెద్దమ్మ తల్లి బోనాలు అంగరంగ వైభవంగా ముదిరాజ్ కులస్తులు నిర్వహించారు. ప్రతి వర్షాకాలం కు ముందు గ్రామంలో డప్పు చప్పుళ్ళ మధ్య బోనాలను ఊరేగించి అమ్మవారికి సమర్పిస్తారు. పంటలు పుష్కలంగా పండాలని తమ కుటుంబాలను చల్లంగా చూడాలని వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని గొడ్డు గోదే చల్లంగా ఉండాలని ఆ అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు కుల బాంధవులు జూలపల్లి గ్రామంలో బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. తమ కుల దైవమైన పెద్దమ్మ తల్లికి అనంతరం బెల్లం తో తయారు చేసిన బోనాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో కుల బాంధవులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఫంక్షన్ హాల్‌కు నిధులు మంజూరు



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జూన్ 18 :** మండలంలోని ఆత్మకూర్ గ్రామ మున్నూరుకాపు సంఘ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రూ.10లక్షల నిధులు మంజూరు చేసినట్లు బుధవారం సంఘ కమిటి సభ్యులు తెలిపారు. ఈ నిధుల మంజూరుకు డా.జేఎన్ సునీత వెంకట్ ప్రత్యేక దృష్టి సారించగా జిల్లా అధ్యక్షులు చెదలు సత్యనారాయణ నిధుల మంజూరు పత్రాన్ని సంఘం సభ్యులకు అందజేశారు.అనంతరం నిధుల మంజూరుకు కృషి చేసిన సునీత వెంకట్,రాజ్యసభ ఎంపీ రవిచంద్ర,జిల్లా అధ్యక్షులు సత్యనారాయణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు విజయ్ పటేల్, సంఘు సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కొప్పుల పరామర్శ



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 18 :** ఇటీవలే గుండెపోటుతో మృతి చెందిన ధర్మపురి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు అక్కినపల్లి సునీల్ కుటుంబాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బుధవారం పరామర్శించారు. సునీల్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, అయ్యోరి రాజేశ్,సంగి సత్తెమ్మ,ఇందరపు రామన్న, ఓడ్నాల మల్లేశం,సంగి శేఖర్,అయ్యోరి వేణు, తరాల కార్తీక్,జెట్టి రాజన్న,ఆసిఫ్,చుక్క రవి,నక్క రాజేందర్, చిర్నేని నర్సయ్య,అనంతుల నర్సయ్య, బండారు రంజిత్, కశెట్టి విజయ్ తదితరులున్నారు.

## పెంచిన ఇంటి పన్ను తగ్గించాలి

**-ధర్మపురిలో బిఆర్ఎస్ శ్రేణుల నిరసన**



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 18 :** ధర్మపురి మున్సిపాలిటీలో పెంచిన ఇంటి పన్ను తగ్గించాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన తెలిపారు స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన తెలిపి మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ ఇటీవలే కాలంలో ధర్మపురి పట్టణంలో ఇంటి పన్ను నాలుగింతలు పెంచారని దీనివల్ల నిరుపేదలకు గృహం నిర్మాణాల వారికి ఇబ్బంది కలుగుతుందని, వెంటనే ఇంటికి పన్నులు తగ్గించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అయ్యోరి రాజేశ్,సంగి సత్తెమ్మ,ఇందరపు రామన్న, ఓడ్నాల మల్లేశం,సంగి శేఖర్,చిలువేరి రమేష్,అయ్యోరి వేణు,తరాల కార్తీక్,జెట్టి రాజన్న,అసిఫ్,చుక్క రవి,నక్క రాజేందర్, చిర్నేని నర్సయ్య,అనంతుల నర్సయ్య, బండారు రంజిత్, కశెట్టి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధి డబుల్ ఇంజన్ సర్కారుతోనే సాధ్యం

**-బిజెపి శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 18 :** తెలంగాణ అభివృద్ధి డబుల్ ఇంజన్ సర్కారుతోనే సాధ్యమని బిజెపి శాసనసభపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన 17 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బిజెపి ప్రభుత్వం సాధించిన విజయాలపై బుధవారం జగిత్యాలలో మీడియాతో మాట్లాడారు. కేంద్రంలో 11 ఏళ్లలోప్రధాని నరేంద్రమోడీ పాలన అద్భుతంగా సాగిందని, 70 ఏళ్లలో చేయని అభివృద్ధి ప్రధాని నరేంద్రమోడీ 11 ఏళ్లలో చేసి చూపించారన్నారు. స్వచ్ఛ భారత్ పథకంలో భాగంగా కోట్లాది మందికి మరుగుదొడ్ల నిర్మించారని, నిరుపేదలకు నాలుగు కోట్ల ఇండ్లను మంజూరు చేసిన ఘనత ప్రధాని మోడీకి దక్కుతుందన్నారు. రైల్వేస్టేషన్ల ఆధునీకరణ, కొత్త లైన్లు, గ్రామాల్లో బిటి రోడ్లు లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేసిన కాంగ్రెస్ నేతలు చూడకలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో కూడా డబుల్ ఇంజిన్ సర్కారు అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు యాదగిరి బాబు, జిల్లా, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల పట్టణాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

**-అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి**
**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 18 :** జగిత్యాల పట్టణాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం జగిత్యాల పట్టణంలోని 31వ వార్డులో ఇటీవలే టియుఎఫ్ఐడిసి నిధులతో నిర్మించిన సిసిరోడ్డును స్థానిక నాయకులతో కలసి ఎమ్మెల్యే పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని, పనుల్లో నాణ్యత లేకపోతే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సిసి రోడ్ల పనులు పూర్తి అయిన తర్వాత క్యూరింగ్ సరిగా చేయాలని, పట్టణంలో సిసి డ్రైనేజిలపై రోడ్ల వెడల్పుకు స్లాబ్ నిర్మాణానికి ప్రతిపాదనాలు రూపొందించాలని అధికారులకు సూచించారు. జగిత్యాల పట్టణ అభివృద్ధికి రూ.70 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, సీఎం రేవంత్రెడ్డి సహాకారంతో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోలి శ్రీనివాస్, ఆడువాల లక్ష్మణ్, అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, మీర్ ఖాజీం అలీ, సుల్తానోద్దీన్ అహ్మద్, దుమాల రాజ్కుమార్, చెట్పల్లి సుధాకర్, నౌమాన్, జుబేర్, గిరి, ప్రభాత్ సింగ్ ఠాకూర్, శరత్రావు, మహేష్, భిక్షపతి, క్రాంతి, వరి శంకర్ ఏఈ శరణ్ తేజ, సిబ్బంది పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల విక్రయాలపై కఠిన చర్యలు

**-కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 18 :** నిషేధిత మత్తు పదార్థాల విక్రయాలపై కఠిన చర్యలు తప్పవని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం హెచ్చరించారు. కమిషనరేట్ పరిధిలో నార్కోటిక్ సెల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశామని, ఈ సందర్భంగా బుధవారం ఆయన వెల్లడించారు. నార్కోటిక్ జాగిలం 'లియో'తో జిల్లా కేంద్రంలో తనిఖీలను ముమ్మరం చేసినట్లు ఆయన తెలిపారు.కమిషనరేట్ పరిధిలో నిషేధిత గంజాయి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించడానికి కరీంనగర్ ఒకటవ ఠాణా పోలీసులు బుధవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. బస్టాండ్, పార్సిల్ కార్యాలయాలు, కిరాణా షాపులు, పాన్ షాపులు, హాస్టళ్లు, అనుమానిత ఇళ్లలో ఎస్సై రాజన్న ఆధ్వర్యంలో ఈ తనిఖీలు జరిగాయి. నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ జాగిలం,డాగ్ హ్యాండ్లర్ కానిస్టేబుల్ ఎ.శంకర్ కూడా ఈ తనిఖీల్లో పాలు పంచుకున్నారు. ప్రజలు బాధ్యతా యుతంగా వ్యవ హరించి, ఎవరైనా వ్యక్తుల వద్ద ప్రభుత్వం నిషేధించిన గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు ఉన్నా, వాటిని విక్రయిస్తున్నట్లు సమాచారం ఉన్నా వెంటనే డయల్ 100కు కాల్ చేసి పోలీసులకు తెలియ జేయాలని కమిషనర్ గౌస్ ఆలం విజ్ఞప్తి చేశారు. కమిషనరేట్ వ్యాప్తంగా ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

# 133.8 కిలోల గంజాయి దగ్ధం : కరీంనగర్ సిపి గౌస్ ఆలం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 18 :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల్లో స్వాధీనం చేసుకున్న 133.8 కిలోల గంజాయిని (బుధవారం) ధ్వంసం చేసినట్లు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. మానకొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఈదులగట్టెపల్లి గ్రామంలో ఉన్న వెంకటరమణ ఇన్సినేటర్‌లో పోలీస్ కమీషనర్ గారి సమక్షంలో డ్రగ్ డిస్పోసల్ కమిటీ ఆధ్వర్యంలో ఈ గంజాయిని దహనం చేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏసీపీలు వేణుగోపాల్,విజయ్ కుమార్, ఇన్స్పెక్టర్లు పుల్లయ్య, సంజీవ్, రజినీకాంత్, అలాగే ఇన్సినరేటర్ ప్లాంట్ కు చెందిన తిరుపతి మరియు ప్రభాకర్ రెడ్డిలతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 18 :** ఎస్సీ,ఎస్టీ, మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, ప్రభుత్వం నుండి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు ధమ్మన్నపేట గ్రామంలోని లబ్ధిదారులకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శి శంకర్ , మాజీ ఎంపీటీసీ తోడేటి గంగాధర్, మాజీ ఉప సర్పంచ్ ముత్యాల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు అరికిల్ల సతీష్,దేవరకొండ లక్ష్మణ్ ,ముత్యాల గంగాధర్, జక్కుల తిరుపతి, పురంశెట్టి గంగాధర్,జక్కుల భూమేష్,వేణు, వెంకన్న,అశోక్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ మున్సిపల్ పన్ను చెల్లింపు



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 18 :** ధర్మపురి వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయంలో మార్కెట్ కమిటి 2025-26 ఆర్థిక సంవత్సరపు పురపాలక సంఘ పన్నును బుధవారం చెల్లించారు. రూ.,1,80,614ల చెక్కును మునిసిపల్ సిబ్బంది అరవింద్ కు మార్కెట్ కమిటి చైర్ పర్సన్ చిలుముల లావణ్య లక్ష్మణ్, ఇంచార్జ్ కార్యదర్శి జి వెంకటనర్సయ్య అందజేశారు.

## ఇంటిపన్ను ఎక్కువగా వచ్చిన వారు దరఖాస్తు చేసుకోవాలి



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 18 :** ఇటీవల ప్రభుత్వం భువన్ సర్వే ద్వారా మున్సిపల్ పరిధిలోని ఇండ్లకు పన్నులు విధించడం జరిగిందని, కొంత మందికి ఇంటి పన్ను ఎక్కువగా వచ్చిందని ఆరోపణలు వచ్చయని ఎక్కువగా పన్ను వచ్చిన వారు మున్సిపాలిటీలో దరఖాస్తు చేసుకున్న వారికి రివిజన్ చేసి వారి ఇంటి పన్ను తగ్గించినట్లు మున్సిపల్ కమిషనర్ కల్లెడ రాజశేఖర్ తెలిపారు. ప్రజలు ఎవరైనా వారి ఇంటి, ఆస్తి పన్ను ఎక్కువగా వస్తే మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే రివిజన్ ద్వారా ఇంటి పన్నును తగ్గించడం జరుగుతుందని, ప్రజలు మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

## ఎమ్మెల్యేను కలిసిన తహసీల్దార్



**చురకలు విలేకరి, కోరుట్ల, జూన్ 18 :** కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ ను బుధవారం కోరుట్ల మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన కృష్ణ చైతన్య మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ కృష్ణచైతన్య ఎమ్మెల్యే కు మొక్కను అందించారు.

# అప్పుల తెలంగాణ రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్న సీఎం రేవంత్ రెడ్డి

**-ఆర్థిక వ్యవస్థను చక్క దిద్దుతూ.. ఒకటవ తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు**

**-ఆరు గ్యారెంటీలు అమలు చేస్తూ.. కొత్త సంక్షేమాలకు నాంది**

**-నాడు రైతు రుణమాఫీ.. నేడు రైతుల అకౌంట్లో రైతు భరోసా**

**-హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు, ప్రజాస్వామ్యవాదులు సామాజిక రాజకీయ విశ్లేషకులు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 18 :** కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి ఏమీ చేయలేక పోతుంది.. ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తెల్లవారుజాము నుండే అధికారం కోల్పోయిన బాధలో కల్వకుంట్ల కుటుంబం కండ్ల మంటతో చేసిన ఆరోపణలు,చేసిన ఫేక్ ప్రచారాలు, సోషల్ మీడియా,యూట్యూబ్ వ్యక్తిగత మీడియా చేసిన హంగామా అంతా ఇంత కాదు.. సుమారు 9ది1/2 ఏళ్లు అధికారంలో ఉండి ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కల్పించలేక పోయారు.. అంతేకాకుండా అణచివేత కుటుంబ పాలనఅహంకార ధోరణితో ఇష్టానుసారంగా రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి సుమారు 8 లక్షల కోట్ల అప్పు చేశారనేది వారిపై ప్రధాన ఆరోపణలు ఉన్నాయి.అంతేకాదు ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు, దాడులు చేపిస్తూ జైలుకు పంపించిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. కనీసం ప్రతిపక్షం లేకుండా చేయాలని చూశారు.ఏది ఏమైనా ప్రజలు మేల్కొన్నారు. కల్వకుంట్ల కుటుంబ పాలనను గద్దె దించారు.. ఏదో ప్రతిపక్షం ఇచ్చిన హామీల కోసం ఆశపడి కల్వకుంట్ల కుటుంబాని గద్దె దించలేదు.. కేవలం ప్రజలు స్వేచ్ఛగా ఉండాలనుకున్నారు.. అహంకారానికి చమర గీతం పాడాలనుకున్నారు.ఉద్యోగ అవకాశాలు పొంది నిరుద్యోగుల ఆత్మహత్యలు లేకుండా చేయాలనుకున్నారు.అందుకే గ్రామీణ రైతులు కూడా చైతన్యమై ఆ ప్రభుత్వాని గద్దించారు.ఈ చైతన్యం వెనుక ప్రశ్నించే గలాలు ఎన్నో ఉన్నాయి.ఇక అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నుండి కంటికి కునుకు లేకుండా పని చేస్తూ సుమారు రోజుకు 18 గంటలు పనిచేస్తూ...రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలు చక్కదిద్దడానికి మంత్రి మండలి అందరూ కలిసికట్టుగా పని చేశారు.నేటికీ చేస్తున్నారు.మొత్తానికి సుమారు 20 నెలల పాలనలో ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతూ అప్పులకు వడ్డీలు కడుతూ నెమ్మదిగా కోలుకుంటూ ఓవైపు 6 గ్యారంటీలను అమలు చేస్తూనే కొత్త సంక్షేమాలకు శ్రీకారం చుట్టారు. ఉచిత ఆర్టీసీ,200 యూనిట్ల విద్యుత్తు, 500 గ్యాస్ సబ్సిడీ,10 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతులకు 500 బోనస్ ఇస్తునే 50,000 ఉద్యోగాలు భర్తీ చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్లు ఎల్ఓసిలు ఇస్తూనే...ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు అందేలాగా చేస్తున్నారు. డి ఏ కూడా అమలు చేస్తున్నారు.రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారు.మూడు నెలలకు సంబంధించిన బియ్యాన్ని ఒకే నెలలో పంపిణీ చేస్తున్నారు..ఇలా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతుంది.ఈ సమయంలో ప్రభుత్వంపై ఎన్నో విమర్శలు, ప్రతి విమర్శలు ప్రతిపక్షాలు చేస్తున్నాయి.ఏది ఏమైనా వాటినన్నిటిని అధిగమించి కొత్త సంక్షేమాలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడుగులు వేసింది,డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క సారథ్యంలో రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగులకు కొత్త ఆశలకు చిగురునిచ్చింది.కొన్ని రోజుల్లోనే లబ్ధిదారుల అకౌంట్లో డబ్బులు జమా కాబోతున్నాయి.ఇక గిరిజనులకు,ఆదివాసులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్త సంక్షేమాలను అమలు చేసింది.మహిళా క్యాంటీన్లను అమలు చేసింది. మహిళలకు పెద్దపీట వేస్తూనే...మరొక గొప్ప సంక్షేమానికి శ్రీకారం చుట్టింది.నేడు రైతు భరోసాతో రైతులలో కొత్త సంతోషాలను నింపింది.ముందుగా ఒక ఎకరం నుండి రైతు భరోసాను మొదలు పెట్టింది. గతంలోనే రెండు లక్షల వరకు రుణమాఫీ చేసింది.ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ఐటీ పెట్టుబడులు కంపెనీలు.. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ సింగరేణి.ఎన్టీపీసీ.సీఎస్సార్ పనులతో సుందరమైన రామగుండం అభివృద్ధి కోసం కృషిచేస్తున్నారు .వేలాది మందికి చిన్నచిన్న ప్రైవేట్ ఉద్యోగాలు కల్పించారు.ఇది ఇలా ఉంటే గత కొన్ని రోజులు క్రిందట పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రపంచ సుందరీమణుల పోటీలు నిర్వహించి ప్రపంచానికి తెలంగాణ పర్యటక రంగాన్ని చూపించారు. ఇందులో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పూర్తిస్థాయిలో సక్సెస్ అయిందని చెప్పుకోవచ్చు.ఆనాడు దళితబిడ్డ తెలంగాణ ఉద్యమ ప్రజా గాయకుడు గద్దర్ను అవమానించిన కేసీఆర్ ప్రభుత్వంకు చెంపపెట్టుగా ఈ మధ్యలోనే గద్దర్ సినిమా అవార్డులతో గ్రామీణ స్థాయి జనంతో ప్రజా ప్రభుత్వం బేష్ అనిపించుకుంది. మరోవైపు తెలంగాణ ఇండస్ట్రీ మొత్తం సీఎం రేవంత్‌రెడ్డి వైపు చూసింది.భూభారతితో భూ సమస్యలకు కూడా పరిష్కారం చూపిస్తుంది.. రైతు భరోసతో ప్రధాన విమర్శలకు చెక్ పెట్టింది. ఇక బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇచ్చిన హామీని నెరవేర్చి స్థానిక మున్సిపల్ ఎన్నికలకు వెళ్తే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి తిరుగు లేదని చెప్పవచ్చు.అంచలంచలు దాటుకుంటూ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతూ సంక్షేమల అమలు చేస్తూ, నెరవేరుస్తూ ముందుకు వెళుతున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వానికిశుభాకాంక్షలు తెలియజేస్తూ లిదళితరత్న డాక్టర్ దేవీ లక్ష్మీ నరసయ్య. లైఫ్ టైం అచీవ్మెంట్ పురస్కార గ్రహీత.. సామాజిక స్వచ్ఛంద సేవకులు రాజకీయ విశ్లేషకులు.. ఏమే ఇంగ్లీష్ మాస్టర్ ఆఫ్ కమ్యూనికేషన్ ఇన్ జర్నలిజం కాకతీయ యూనివర్సిటీ. 2011.అందిస్తున్న ప్రత్యేక కథనం

## ఇజ్రాయిల్ నుంచి మృతదేహం తెప్పించడానికి ఎమ్మెల్యే చొరవ

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 18 :** ఇటీవలే ఇజ్రాయిల్ దేశంలో మృతి చెందిన జగిత్యాల పట్టణం మార్కెట్ ప్రాంతానికి చెందిన రేవెల్ల రవీందర్ (57) మృతదేహాన్ని త్వరగా ఇండియాకు తెప్పించడానికి జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ చొరవతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు బుధవారం ఇజ్రాయిల్ లోని ఇండియన్ ఎంబసీకి సమాచారం పంపించారు. మృతుని కుటుంబ సభ్యులు ముఖ్య మంత్రి ఏ. రేవంత్ రెడ్డికి బుధవారం రాసిన లేఖను ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ చొరవతో తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి సీఎంఓ (ముఖ్యమంత్రి కార్యాలయం) దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన రాష్ట్ర ప్రభుత్వ జీఏడీ ఎన్నారై విభాగం అధికారులు ఢిల్లీలోని విదేశాంగ శాఖకు, హైదరాబాద్ లోని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ బ్రాంచి సెక్రటేరియట్ కు, ఇజ్రాయిల్ రాజధాని టెల్ అవీవ్ లోని ఇండియన్ ఎంబసీకి విజ్ఞప్తిని పంపించారు. ఇజ్రాయిల్ – ఇరాన్ దేశాలలో మధ్య యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో పౌర విమానాల రాకపోకలకు కొంత ఇబ్బంది ఉన్నా మృత దేహాన్ని త్వరగా ఇండియాకు తెప్పించడానికి ప్రయత్నిస్తున్నామని మంద భీంరెడ్డి ఎమ్మెల్యే కు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ ఎంపీపీ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 18 :** కమాన్ పూర్ మాజీ ఎంపీపీ కోలేటి మారుతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్ లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుతో కలిసి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మంథని అభివృద్ధిపై సీఎంకు మారుతి వివరించారు. మంత్రి శ్రీధర్ బాబు తోపాటు శ్రీధర్ బాబు తండ్రి శ్రీపాదరావు హయాంలో మంథని నియోజక వర్గం ఎంతో అభివృద్ధి చెందిందని ముఖ్యమంత్రి తెలియజేశారు. నియోజకవర్గానికి మరిన్ని నిధులు కేటాయించి అభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబుకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## భీమా చెక్కును అందజేసిన ఏ .ఎస్ పి. అవినాష్ కుమార్

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 18 :** మృతుని కుటుంబానికి భీమా చెక్కును భైంసా ఏ ఎస్ పి అవినాష్ కుమార్ బుధవారం అందజేశారు.నిర్మల్ జిల్లా భైంసా రూరల్ కు చెందిన సందోళ్ల శంకర్ అనే వ్యక్తి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో 16,353/- రూపాయలు తో పాలసీ తీసుకున్నారు . పాలసీ తీసుకున్న సంవత్సరానికి ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది . కావున నామిని అయినా సుశీల కి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు 9, 12,000/- వేల రూపాయల చెక్కును భైంసా ఏ ఎస్ పి అవినాష్ కుమార్ అందజేయడం జరిగింది. దీనిలో మొదటి విడతగా 5,10,000/- రూపాయలు అకౌంట్ లో జమ చేయడం జరిగింది . అదేవిధంగా నామినైన సుశీల కి ప్రతి నెల 2, 250 /- రూపాయలు 14




సంవత్సరాలు పెన్షన్ రూపంలో ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే నిర్మల్ జిల్లా కుబీర్ మండలం పార్డి బి గ్రామానికి చెందిన జంగాల హనుమాన్లు అనే వ్యక్తి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో 16,353 రూపాయల పాలసీ తీసుకున్నారు. మూడో సంవత్సరానికి ఆయన గుండెపోటుతో మరణించడంతో ఆయన భార్య నామిని అయినా గోదావరి కి మూడు లక్షల పదివేల రూపాయలను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జోన్ డీజీఎం సురేష్ డి.ఎం. రవి , బ్రాంచ్ మేనేజర్ టి. కృష్ణ, కంపెనీ డెవలప్మెంట్ ఆఫీసర్స్ మరియు సేల్స్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## ఎల్వోసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబు

**-రెండు లక్షల 50 వేల ఎల్వోసి పత్రాల అందజేత**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (కాటారం) జూన్ 18 :** మంథని నియోజకవర్గ పరిధిలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కుంభం రమేష్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు సహాయం కొరకు తెలంగాణ రాష్ట్ర



ఐటి,పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబును సంప్రదించగా వెంటనే స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2 లక్షల 50 వేల ఎల్వోసి మంజూరు చేయించారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆసుపత్రిసహాయకులు బుధవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎల్వోసి పత్రాలను అందజేశారు.రెండు లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రికి రమేష్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## రామగిరి మండలంలో ముగిసిన భూభారతి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 18 :** రామగిరి మండలంలో బుదవారం పేట గ్రామంలో భూభారతి కార్యక్రమం బుధవారంతో ముగిసింది. భూభారతి కార్యక్రమం రామగిరి మండలంలో చివరి రోజు కావడంతో రైతుల భూ సమస్యలపై వచ్చిన ప్రతి దరఖాస్తులను పరిశీలించిన మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ మరియు మాజీ సర్పంచ్ బుద్దర్తి బుచ్చయ్య, నాయకులు మాట్లాడుతూ మండలంలోని 17 గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నందుకు ధన్యవాదాలు తెలుపుతూ అలాగే తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి మరియు ఐ. టి మరియు భారీ పరిశ్రమల శాఖ మాత్యులు దుదుద్దిల్ల శ్రీధర్ బాబు చేపట్టిన రైతు బంధు పథకం కింద రైతులు లబ్ధి పొందిన వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ రైతన్నల అభివృద్ధియే రాష్ట్ర ప్రభుత్వ మొదటి ధ్యేయమని ,మరియు ఇన్ని ప్రజా సంక్షేమ పథకాలు కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భూ సమస్యలు తీరే వేల తమ సంతోషల్ని వెల్లుబుచ్చారు.